# శ్రమఫలితం

మల్లిక్



ఆ దినం టపాలో రెండుత్తరాలు వచ్చాయి.

ఒకటి శ్రీమతి దగ్గర నుండి. ఆత్రంగా దాన్ని విప్పాను. పెళ్ళయిన చాలా కొత్తలోని అనుభవం మరి! జానకి రెగ్యులర్‌గా వారానికి రెండుత్తరాలు వ్రాస్తుంది. అవి నాకు చేరడానికి కనీసం వారం రోజులు పడతాయి! ఉత్తరం చదవగానే, గాల్లోకి ఎగిరి జానకి ముందు వాలాలనే ఉత్సాహం కట్టలు తెంచుకొని పరవళ్లు తొక్కుతుంది! దానికి ఇంకో బలమైన కారణం ఓటుంది. (అంటే రెక్కలే కట్టుకుని, గాల్లోనే ఎగరాలనే ఆలోచనకు) ఈ పల్లెటూరు నుండి పన్నెండు మైళ్ల దూరాన ఉన్న బస్సు స్టాండుకు పోవడానికి ఒక ఉధృతంగా పారే ఏరు, నెమ్మదిగా, నిదానంగా, లోతుగా ప్రవహించే వాగు, పగలే భయపెట్టే జీబురు లాంటి రెండు మైళ్ల అడివి డొంకలో, తుప్పల మధ్య ప్రయాణం చేయాలి!!

ఇన్ని కష్టాలుపడి ఉస్సురుమని బస్సు స్టాండుకు చేరినా, బస్సు వెళ్లిపోతే తిరిగి మర్నాడుదయం వరకూ చలిలో...చీకటిలో... ఎవరూ పరిచయంలేని ఆ చిన్న పల్లెటూరిలో గడపాలి! హారిబుల్!!

ఈ చిన్న మారుమూల పల్లెటూళ్లో ఉద్యోగం దొరికినందుకు నేనెంతో సంతోషించాను! జానకి సరేసరి! మా అమ్మా నాన్నలు "కోడలు ఇంట్లో కాలు పెట్టిన వేళ" అని సంబర పడ్డారు!— ఉద్యోగం అవగానే ఇద్దరం కలిసి కొత్త కాపురం వెలిగిద్దామన్న ఆశలు అడియాసలయ్యాయి!


ప్రభుత్వంవారికి దేశాన్నంతా ఒక్కరోజులో విద్యా విజ్ఞానాలతో నింపిపారేయాలనీ...ఉన్న జనాభా అంతా అక్షరాస్యులై పోవాలనీ అన్న ఆలోచన ఉండడం హర్షింపదగ్గదే! అభినందించ దగిందే! చీమలు ... కాకులు దూరని చిట్టడువుల్లో సైతం విజ్ఞాన బీజాలు నాటాలన్న ఆలోచన ఓహ్! చాలా గొప్పదే గానీ, నాలాంటి వాళ్లకు మాత్రం అది అశనిపాతంలాగా...క్రూరమైన శాపంలా అనిపించడంలో వింతేమీలేదు! కనీసం బయట ప్రపంచంతో సంబంధం లేకుండా...చుట్టూ ఏం జరుగుతోందో తెలుసుకునే వీల్లేని ద్వీపాల్లాంటి చోట పన్జేసే నాలాంటి వాళ్ళు అలా అనుకోవడంలో తప్పేమీలేదు!

అయితే నేను పరిస్థితుల్ని చూసి కృంగిపోయే రకం మనిషిని కాను! ఇక్కడికి వచ్చీ రాగానే పరిస్థితులన్నీ సర్వే చేశాను. నాకు నా చిన్నపుడు చదివిన కథ ఓటి జ్ఞాపకం వస్తూ ఉంటుంది! శాస్త్రజ్ఞులందరూ దేవుడ్ని నమ్మకుండా నాస్తికులుగా మారిపోయినందుకు ఓ దినం దేవుడు కోపగించుకుని వాళ్లందర్నీ పిలిచి, వాళ్లకు "శిక్ష"గా అందర్నీ "నరకం"లోకి తోసేసాడట! ఆ "నరకం"లో అసలు ఉండడానికి వీలులేదట! ఎక్కడ చూసినా బుసబుసమని పొంగే లావా...చిత్తడినేలలు పొగ... క్రూరమృగాలు, రాళ్లు, రప్పలు...! ఓ సంవత్సరం గడిచిన తర్వాత శాస్త్రజ్ఞులు ఎలా ఉన్నారో చూద్దామని దేవుడు "నరకం"లోకి పోయేసరికి అక్కడ ఏముంది? అందరూ హాయిగా ఇళ్లు కట్టుకుని, జలపాతాలు మళ్ళించి, అగ్నిగుండాలను ఆర్పి, చక్కటి సేద్యం చేసి, క్రూర జంతువులను మచ్చిక చేసుకుని హాయిగా బతుకుతున్నారట!?

నేను మొట్టమొదట, అక్కడి గ్రామస్తులను సమావేశపరచి విద్యయొక్క ఆవశ్యకతను గురించి చెప్పాను. అందరి సహాయంతో ఒక చక్కటి తాటాకులపాక వేయించాను! దాని గోడలకు పూత పెట్టించాను. బావి పూడిక తీయించి గిలక వేయించాను! బడిచుట్టూ

**40 సం॥ అనుభవం**
వరిబీజము బుడ్డలు బీజకుటులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు
రే అండ్ కో రిజిష్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీసుఫోన్: 42870, ఇంటిఫోన్: 38544





★ మా సేల్సు బ్రాంచీలు ★
1 తిరుపతి, 2 అనంతపూర్, 3 నెల్లూరు, 4 విజయవాడ-1
5 విజయవాడ-2 6 మచిలీపట్నం, 7 ఒంగోలు, 8 బెంగుళూరు-3
9 మద్రాసు, 10 బెంగుళూరు-4, 11 నెల్లూరు, 12 షిమోగా



**మీకు సంతానం లేదా ?**



ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచె నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం**

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.


## శ్రమ ఫలితం

"ఫెన్సింగు" ఏర్పాటు చేయించి పూల మొక్కలు నాటించాను! ఒకగంట ... అది మోగగానే అందరు పిల్లలు తప్పకుండా హాజరవడం, ఓపిగ్గా చెప్పింది చదవడం, వ్రాయడం అలవాటు చేయించాను !

ఇన్నిపనులు నేను చేసిన తర్వాత ఆ చిన్న ఊరివాళ్ళు నాకు బ్రహ్మరథం పట్టినంత పనిచేశారు ! నేనుండే ఇల్లు వాకిలి శుభ్రం చేశారు ? నాకు లోటనేది లేకుండా చేయడంలో వాళ్ళ కృత కృత్యులయ్యారు ! పాలు, పెరుగు, పనిమనిషి, కూరలు వారానికోసారి ప్రక్కపల్లెలో జరిగే సంతనుండి నాక్కావలసిన సరంజామా తెచ్చిపెట్టడం అలవాటు చేసుకున్నారు !

నాకిప్పుడు హాయిగా ఉంది. ఓపదిరోజుల్లో వచ్చి నిన్నిక్కడికి కాపరానికి తీసుకువస్తానని జానకికి ఉత్తరం వ్రాశాను ! ఆ ఉత్తరానికి ఈ సమాధానం !

ప్రియమైన శ్రీవారికి—

మీ ఉత్తరం అందినది. ఇక్కడ అందరూ క్షేమం ! మీ ఆరోగ్యం గురించే మాబెంగ ? మీరు వ్రాసిన విషయాలవల్ల అక్కడ అన్నివిధాలా వసతిగా ఉందని తెలిసి చాలా సంతోషించినాము. అత్తయ్య కూడా విషయాలు తెలిసి సంతోషించినది. మీరాకకోసమే ఎదురు చూస్తుంటాను సెలవ్. —మీ జానకి.

ఉత్తరాన్ని నాలుగుసార్లు చదివాను. నాలుగుసార్లూ జానకి నాలుగు భంగిమల్లో నా ఊహల్లో కనిపించింది.

రెండో ఉత్తరం సర్కారు వారిది !

ఉత్తరం చించాను! గుండె దడదడకొట్టుకుంది... జిల్లా విద్యాశాఖాధికారిగారు ఈ చిన్న పాఠశాలను తనిఖీ చేయడానికి వస్తున్నారు! తారీఖు చూశాను. ఇరవయ్యవ తారీఖునాడు! అంటే రేపే! ఉద్యోగంలోచేరి పట్టుమని నాలుగునెల్లయినా కాలేదు... అప్పుడే ఇన్‌స్పెక్షను... ఏంచెయాలో... ఏం చేస్తారో అర్థంకాక సతమత మయ్యాను! స్కూలు బాగానే నడుస్తున్నది... పిల్లలు చక్కగా వస్తున్నారు... చదువుకుంటున్నారు!

సాయంత్రం ఊరివాళ్ళతో విషయం చెప్పాను!

విషయం విన్నతర్వాత వాళ్లలో ఒక విధమైన ఉత్సాహం కలగడం చూసి, నేను ధైర్యం తెచ్చుకున్నాను!

"మీకేందిసార్! అన్నీ మేం జూస్కుంటం గద! ఏందిర ఈరసామి రేపటికి నాల్గురకాల కూరగాయలు జమచెయ్యి..."

రంగన్న మంచి కలుపుగోలు మనిషి. ఏ సమస్యనయినా ఇట్టే అవలీలగా పరిష్కరించ గలడు! అందరికీ అన్నిరకాల పురమాయింపులూ పురమాయిస్తున్నాడు!

"వెంకటేశం... నాలుగుసేర్ల పాలు... చిక్కటివి, రంగత్తతోనిచెప్పి తీసకరా "బురూ" కాఫీసీసా కోవటి లచ్చయ్యకొట్లో అడక్కరా..."

టకటకమని ఏర్పాట్లు జరిగిపోతున్నాయి... ప్రొద్దున్నే స్నానం చేయడానికి వేడినీళ్లదగ్గరనుండి, భోజనాలు... విశ్రాంతి సర్వం ఏర్పాట్లు జరిగాయి!

* * *

ఉదయం జీపులో డి. ఇ. వో., వెంట ప్రెసిడెంటుగారు దిగారు! వాళ్ళకి డొంకలోనే రంగన్న స్వాగతం చెప్పాడు! డి. ఇ. వో. బాగావయసు మీరినవాడు. బట్టతలమీది రాలిపోని నాలుగు పీచులాంటి వెంట్రుకలను మాటిమాటికీ సర్దుకోవడం ఆయన హాబీ!

బంతిపూలు తలలూపుతుండగా ఆయన మా స్కూలంతా తిరిగి చూశాడు! పిల్లలందరూ 'నమస్తే' చెప్పారు! వ్రాయమన్నది వ్రాసి చూపారు! ఆయన ముచ్చటగా ఓ చిన్న పిల్లవాడ్ని ఎత్తుకొని ముద్దులాడాడు!

భోజనాల ఏర్పాట్లు చూసి బాగా ఆశ్చర్య పడ్డట్లు ఆయన మొహమే చెబుతోంది! గడ్డపెరుగు, తాజాకూరగాయలు... గుడ్లు... పప్పు... ఊరివాళ్లనీ... నన్నూ అభినందిస్తూ ఆయన తాపీగా భోజనం చేశాడు!

సాయంత్రం టిఫిన్. కాఫీలయిన తర్వాత ఊరివాళ్లతో చిన్న సమావేశం ఓటి ఏర్పాటు చేసి, నన్నూ... నా కృషినీ, ఊరివాళ్ల సహకారాన్నీ చాలాసేపు పొగిడాడు ! నాకు కలిగిన సంతోషం అంతా యింతా కాదు !

కృతజ్ఞతా పూర్వకంగా రంగన్నా... మిగతా ఊరివాళ్లవేపు చూశాను.

చీకటి పడింది—

ఇక్కడ చలి బాగా ఎక్కువ... డి.ఇ.వో. గారికి భోజనానంతరం మెత్తటి పడక ఏర్పాటు చేశాను. పడక ప్రక్కనే వెచ్చగా ఉండడానికి రంగయ్య 'సెగడు' ఏర్పాటు చేశాడు. డి. ఇ. వో. గారు సంతృప్తిగా

మంచంమీద కూర్చుని నన్ను చాలాసేపు ప్రశంసించారు.

"అబ్బాయ్! అందరూ నీలాంటి ఉపాధ్యాయులే ఉంటే ఇక దేశానికి కావలసిందేముందోయ్! డ్యూటీ సరిగా చేయాలనీ... తద్వారా ఆనందం పొందాలనే ఆలోచన ఇప్పటి తరంలో చాలామందిలో నాక్కనిపించడం లేదు. అలా ఉన్నట్లయితే టీచర్లు ఫలానా చోట సరిగా పని చేయడం లేదనే అపవాదు రాకపోయేది. ఐ లైక్ యు వెరీ మచ్! యు ఆర్ ఎ బార్న్డ్ టీచర్! యాన్ ఎగ్జాంపుల్... అండ్ ఎ హానెస్ట్ మోడల్ టీచర్...

అపుడే బయట ఎవరిదో అపరిచితుని గొంతూ... రంగన్న గొంతూ వినిపించింది...

"ఎవరదీ?"

"యెవరోనండి... డి. ఇ. వో. గారితో మాట్లాడ్తారట!!"

"రమ్మను... లోపలికి రమ్మను"



దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం !



హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్: 551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి : 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డీ గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17.




# శ్రమ ఫలితం

చలికి చెవులకు బిగుతుగా మఫ్లరు చుట్టుకున్న వ్యక్తి లోపలికి వచ్చాడు పైజామా, లాల్చి వేసుకున్నాడు. అవి దుమ్ము కొట్టుకుని ఉన్నాయి. రాగానే డి. ఇ. వో. గారికి నమస్కారం చేశాడు. డి. ఇ. వో. గారు అతన్ని వెంటనే గుర్తుపట్టేశాడు.

"హోర్నీ... నువ్వా తిరుమలయ్యా! నువ్వింకా..."

"చిత్తం ! బంజర్లోనే నా పోస్టు...!"

"మరి... అన్నట్టు నువు సరిగా అక్కడికి పోతున్నావా?!"

"నేను పోలేనండి !"

"ఏం!?"

"కారణాలు మీ కింతకుముందు చాలా సార్లు నోటిద్వారా, అప్లికేషనుద్వారా మనవి చేశాను. ఇక్కడినుంచి ఇంకో పదిహేను మైళ్లు నడిస్తేనేగాని 'బంజరు' రాదు. దానిమీద ఈ ఊరు చాలా నయం. అక్కడి వాళ్లు మూర్ఖులు... అయినా అక్కడ స్కూలెందుకుసార్? యాభై ఇళ్లు కూడా లేవు... అక్కడ స్కూలా ? నరమానవుడన్నవాడెవడూ అక్కడ పన్జేయలేడు."

"ఏం? ఎందుకు? వై? నువ్వు జీతం తీసుకుంటున్నప్పుడు ఎక్కడయినా పన్జేయ్యాల. అది రూలు."

"రూలేమిటి సార్. అసలక్కడ పిల్లలు లేందే?"

"ఏమిటీ? ఊర్లో పిల్లలు లేరా?"

"అవును... నేను చెబుతున్నాను గదండీ! యాభై ఇండ్లలో కలిసి మొత్తం తొమ్మిది మంది మాత్రమే పిల్లలున్నది... అదీగాక వాళ్ళు ఆ తొమ్మిదిమందినీ స్కూలుకు పంపరట ! పొలం పనులూ... బర్రెలూ కాయడానికీ వాళ్లని పంపుకుంటారట! ఇంకో సారి గనక నే నక్కడికిపోయి బడి తెరిస్తే నా కాళ్లు విరిచేస్తామని వాళ్లు నామీదక్కూడా వచ్చారు !"

"నాన్సెన్స్! రిడిక్యులస్ ... ఇప్పటికి నీకు చాలాసార్లు ఎక్స్ప్లనేషన్లిచ్చాను...నీ కిష్టం లేకపోతే రిజైన్ చెయ్ !'

"నా మాట నమ్మకపోతే. ఇంత దూరం వచ్చారుగదా! ఇక్కడ్నుండి బంజర్ రండి ... మీరే స్వయంగా చూద్దురుగాని !"

"అంటే నీ ఉద్దేశ్యం ?"

"ఏముందిసార్!"

నేను వాళ్ల వాదన వినదలుచుకోక బయటకు వచ్చాను. బయట మంచు గుడిసెలను కప్పేస్తుంది. చంద్రుడు మంచులో తడిసి మసగ్గా వెలుగుతున్నాడు ! చల్లగా ఉంది. బంతిపూలు ఆ మసక వెలుతురులో మాగన్నుగా నిద్రపోతున్నాయి. సిగరెటు వెలిగించి పొగ ఊపిరితిత్తుల్లోకి పీలుస్తుంటే వెచ్చగా ఉంది !

"యూ మీన్ ... జీపురావడానికి త్రోవ లేదు కాబట్టి నన్ను నడిచి రావాలంటావు !".

"మీరు ఒక్కసారి రావడానికే అంత బాధపడితే నేను అక్కడే ఉండి పన్జేయడం ఎలాఉంటుందో ఆలోచించండి సార్ ! ఆ ఊరి వాళ్లకూ...నాకూ పడదు !దయచేసి నన్ను ట్రాన్స్ఫర్ చేయండి...అంతే !!"

తిరుమలయ్య బయటకు వచ్చాడు, నేనతన్ని తీసుకొని ఇంట్లోకి వచ్చా ! "మీరేనా ఇక్కడ పన్జేసేది. వరస్ట్...సర్వీసు తక్కువ కాబట్టి మీకు తెలియదు. డర్టీ... నాస్టీ జాబ్ ?"

తిరుమలయ్య ఆదినం నాదగ్గరే బస చేశాడు !

తెల్లవారింది—

డి. ఇ. వో. గారి జీపు బయులుదేరింది. మేం డొంకదాకా సాగనంపి వీడ్కోలు చెప్పాం! తిరుమలయ్య కాలిబాటన వెళ్లిపోయాడు !

వారంరోజులకు — జిల్లాపరిషత్ ఆఫీసు నుండి నన్ను బంజరుకు ట్రాన్స్ఫర్ చేస్తున్నట్లు... నాస్థలంలో తిరుమలయ్యను వేస్తున్నట్లు ఆర్డర్లు వచ్చాయి !

కారణం తెలీక నేను డి. ఇ. వో. ఆఫీసుకు పరుగెత్తాను ! ఆయన బట్టతలమీద పేమను రెండుసార్లు తడుముకుని, నన్ను కూర్చోమని కుర్చీచూపించి కారణం చెప్పాడు !

"చూడబ్బాయ్ ! నువ్వు ఘటికుడివి ! "మాడల్" టీచరివి ? నీలాంటి వాళ్ళు ఎక్కడున్నా రాణించగలరు ... కాబట్టి ఆ "అన్వాంటెడ్" తిరుమలయ్యను నీ స్థలంలో వేయించాను. అయినా నీకేం భయం ! ఏటికి ఎదురీదగల సమర్థుడివి ! నీ "కెపాసిటీస్" నాకు తెలుసు. నీలాంటి వాళ్ళు డిపార్టుమెంటుకే గర్వకారణం ! ఏమంటావ్ ?!

ఏమనగలను ?

జానికికి ఇప్పట్లో రానవసరం లేదని ఉత్తరంవ్రాసి పోస్టులో వేశాను!